జర్నలిస్ట్ నిఘా

# జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీగా రామకృష్ణారావు



**కాకినాడ(నిఘాప్రతినిధి)** :జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతిగా మచిలీ పట్నంలోని కృష్ణా యూనివర్శిటీ ఉపకులపతి ప్రొ.ఎన్. రామకృష్ణారావు నియమితు లయ్యారు. ప్రస్తుత ఉపకులపతి విఎస్ఎస్.కుమార్ పదవీ కాలం సోమ వారంతో ముగియడంతో ఇన్‌ఛార్జి ఉపకులపతిగా రామకృష్ణారావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఆయన ఇన్‌ఛార్జి ఉపకుల పతిగా బాధ్యతలు స్వీకరిం చారు.ఇన్‌ఛార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావును విశ్వవిద్యాలయ అధికారులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు మాట్లాడుతూ యూనివర్శిటీ అధికారులు, సిబ్బంది సహాయ సహకారాలతో జెఎన్‌టియుకె అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఇన్‌చార్జి వీసీని కల్సిన వారిలో రెక్టార్ పూర్ణానందం, ఓఎస్‌డి కెవి.రమణ, రిజిస్ట్రార్ వివి.సుబ్బారావు, డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఉన్నారు.